# నెల నెలా మార్కెట్లో 'రచన' కొనుక్కుంటున్న రచనాభిమానులకు

# ముఖ్య గమనిక!

## ఏప్రిల్ నుండి 'రచన' మార్కెట్లో కొద్దికొద్దిగా కొన్ని పట్టణాలలో మాత్రమే లభ్యం!

✪ ✪ ✪

ఆంధ్రప్రదేశ్ మొత్తానికీ మార్కెటింగ్ బాధ్యతలను తాత్కాలికంగా మరొక సంస్థకు అప్పజెప్పడం జరిగింది.

ఈ ఏర్పాటు ఎంత కాలం కొనసాగుతుందో వేచి చూడాలి.

✪ ✪ ✪

'రచన' కాపీలు

ఆంధ్రప్రదేశ్ ; బెంగుళూరు మరియు కోయంబత్తూరు

రైల్వే స్టేషన్లలోని హిగిన్‌బాథమ్స్ స్టాల్స్‌లో లభిస్తాయి!

✪ ✪ ✪

మీ ఊళ్లో ఏ నెలైనా 'రచన' అలభ్యమైతే అందుకు కారణం సంచిక ప్రచురింపబడకపోవడం మాత్రం కాదని గమనించగలరు.

✪ ✪ ✪

హైదరాబాదులో

నవోదయా బుక్ హౌస్ (ఫోన్ : 24652387)

(ఆర్యసమాజ్ మందిర్ ఎదురు గల్లీ : కాచిగూడ చౌరాస్తా)లో

ప్రతీ నెలా 'రచన' కాపీలు తప్పక దొరుకుతాయి!

**మీ ఊళ్లో 'రచన' దొకడం లేదా? - తరణోపాయం :**

నెల నెలా మార్కెట్లో 'రచన' కొనుక్కుంటున్న రచనాభిమానులు

**చందాదారులుగా చేరడమే!**

అందరి సహకారం కోరుకుంటున్నాము!

సంపుటి : 14
సంచిక : 1
ఏప్రిల్ : 2014

# రచన ఇంటింటిపత్రిక

257

పేజీలు : 100
వెల : ` 30/-

ముఖచిత్రం : మరో పుష్కరం :: చిత్రకారుడు : బాపు (2014)

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

కృష్ణలంక
- పాలెపు బుచ్చిరాజు 28

కథాపీఠం కథ ...
జాతక బలం
- భాగవతుల రామారావు 43

మారుతున్న కుటుంబ సంబంధాల కథల పోటీలో...
బహుమతి పొందిన కథ...
ఆత్మపదార్థం
- సింహప్రసాద్ 62

ఆఫ్రికన్ కథలు : తీర్పు
- బిరగో డియోప్ :: కవన శర్మ 74

సమీర
- గంధం యాజ్ఞవల్క్యశర్మ 77

అహం
- ఎ.జి. కృష్ణమూర్తి 44

## సీరియల్ రచనలు

చిలకా ఎగిపో....! - వసుంధర 12

మరో పుష్కరమ్
- బి.వి.ఎస్. రామారావు 50

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 89

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 94

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ - 257
నిర్వహణ : 'విరించి' 8

కిరణ్‌ప్రభ కవిత - కరుణాకర్ రేఖాచిత్రం 11

అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 26

సాహితీ వైద్యం - వసుంధర 33

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచిక కథకులు**

**కవన శర్మ : జి.యస్. లక్ష్మి : ఎ. అన్నపూర్ణ తదితరులు**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

సలహాదార్లు
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



'రచన' కార్యాలయం
చిరునామా
1-9-286/2/బి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

✪ ✪ ✪

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

'గోదావరి కథలు' అపురూపంగా చెప్పిన కథకులు శ్రీ బి.వి.ఎస్. రామారావుగారి మాగ్నమ్ ఓపస్ నవల 'మరో పుష్కరమ్' ఈ సంచికలో ప్రారంభమౌతోంది. ఒక చలనచిత్రం కోసం చెప్పినట్లు సన్నివేశాలనూ, సంఘటనలనూ, పాత్రలనూ దృశ్యమానంగా చిత్రీకరించడమనే కొత్త పంథాని ఈ నవలలో రచయిత పాటించారు. మూడు పుష్కరాలపాటు సాగే ఈ కథ గోదావరితీర జీవన విన్నాణాన్ని మన కనులముందుంచుతుంది. రచనాభిమానుల్ని ఈ నవల అలరించగలదన్నది మా నమ్మకం!

✪ ✪ ✪

మళ్లీ ఎన్నికల పండగ లొచ్చాయి.

ఈసారి ఒకటీ రెండూ కాదు – నాలుగు పండగలొక్కసారే! అదీ అవిభక్త రాష్ట్రంలో – కలివిడిగా జమిలి ఎన్నికలు! ఎన్నికైన నాయకులందరూ రెండు రాష్ట్రాలలో సర్దుకుంటారుట. సర్దుకు పోవడమన్నది మన నాయకులకు ఉగ్గుపాలతో అలవడిన విద్య. దానికి అచంచలమైన కాంక్రీటు పునాది పార్టీలు మారడం అనే మహత్తర కార్యక్రమంలోనే పడుతుంది మరి!

మన నాయకులీనాడు ఎవరు ఏ రోజున... ఏక్షణం... ఏ పార్టీలో ఉన్నారో తెలుసుకోగల్గినవాడే మహాజ్ఞాని! ఓటర్లందరూ జ్ఞానులు కాకుండా మన నాయకులు ఎల్లవేళలా ఎన్నెన్నో జాగ్రత్తలు పాటిస్తూ ఉంటారు అనుక్షణమూ!

మన దేశంలో ఎన్నికలంటే సామాన్య ఓటరుకు నోట్ల పండగ తప్ప మరోటి కాదు. అందులోనూ ఈసారి నాలుగు నోట్ల పండగలాయె! అందుకే ప్రతిరోజూ కోట్లకు కోట్లు లెక్కకు రాని డబ్బు దొరుకుతోందని ప్రతి రోజూ, ప్రతి గంటా వింటు న్నాము. ఈ ప్రగతి ఎంతవరకూ వెళ్లిందంటే *'గంటలో 3.80 కోట్లు దొరకా'*యనే సెన్సేషనల్ బ్రేకింగ్ న్యూస్ దాకా!

ఇలా లెక్కకురాని డబ్బు ప్రతీరోజూ రవాణా అవుతూనే ఉంటుందన్నది సామాన్య ప్రజలకు మాత్రమే తెలిసిన సత్యం! నాయకులకూ, అధికారగణమూ తమకు తెలియదని అమాయ కత్వం ముసుగు తొడుక్కుంటారు. సామాన్యుడు ఎప్పట్లా – 'కాబోసు' అని – రాజీ పడుతూనే ఉంటాడు.




ఎన్నికల కోడ్ పుణ్యమాని ఇలా కోట్లకు కోట్లు పట్టుకునే యంత్రాగం మామూలు రోజుల్లో కూడా – కొరడా లేకపోయినా – కేవలం డ్రైవింగ్ లైసెన్సుల కోసం దారి కాయడమే కాకుండా నల్ల ధనం కోసం కూడా అప్రమత్తంగా ఉంటే ఇంకెన్ని వేల వేల కోట్లు దొరుకుతాయో ఆ పరమాత్ముడికే ఎరుక! అప్పుడు ఓటర్లు నోట్ల వర్షం కోసం ప్రతీ ఐదేళ్లకోసారి ఎదురు చూడ్డం మానేస్తారేమో! మనకీనాడు నాయకులున్నారు కాని స్టేట్స్ మెన్‌లు లేరనే లోటు అప్పుడయినా తీరుతుందేమో!

**257**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

## రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

## "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచన'ను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

- **Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

ఏప్రిల్, 2014 సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!

విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– సంపాదకుడు



## ప్రవాసాంధ్ర (చిత్తరంజన్) రచయిత

# భాగవతుల రామారావు

## చిట్టచివరి కథ

కథాపీఠం

# జాతకబలం

> *అసలు నగ తాకట్టులో ఉన్నప్పుడు,*
> *ఎరువు సొమ్ము బరువుకి చేటు కాదు,*
> *పరువుకి చేరువు ఔతుంది!*
> *– వసుంధర*

**మీ**సాలపేట అగ్రహారం జిల్లాలో మారుమూల వున్న కుగ్రామం. పేరుకి తగ్గట్టు మూతి మీద మీసం పెంచుకోని పేడిమొహం మొగాడు ఆ ఊర్లో కనుపించడు. అంత మాత్రాన ఆ ఊరి మీసాల రాయుళ్లందరూ రోసమున్న మొ(న)గాళ్లనుకుంటే పప్పులో కాలేసినట్టే. సోంబేరిగాళ్ల మీసాలు మెలేసుకుందికే తప్ప రోసానికి చిహ్నాలు కావు.

నరిసింగం పంతులు ఆ ఊరి 'పెసిడెంటు'. పంచాయితీ 'పెసిడంటే' గ్రామాల్లో అల్లాటప్పా ఉజ్జోగం కాదు. గ్రేమాల్లో గవరమెంటంటే పెసిడెంటే! భారద్దేశం ప్రెసిడెంటుకి పాలనాధికారాలు లేవుకాని పంచాయితీ పెసిడెంటు అధికారాలకి అద్దుపద్దుల్లేవు. గ్రేమంలో పెసిడెంటే! – ఆయన మాటకి ఎదురు లేదు.

నరిసింగం పేరుకి తగ్గట్టే పంతులు. ఇంటా బయటా నరసింహమే! ఆయనకి మీసమూ ఉంది. రోసమూ ఉంది. నోటి దురుసుతనమూ ఉంది. ఒంటినిండా మదమూ ఉంది. ఆయనకి ఎదురు తిరిగి మాటాడే దమ్మున్న మొగాడు ఆ ఊళ్లో లేడు. ఆ ఊళ్లో మొగాడంటే 'పెసిడెంటు' నరిసింగం పంతులే!

కొడుకు ఊరికి సింహం అయితే ఇంట్లో తల్లి చాముండేశ్వరీదేవి మహంకాళి! ఆమె ఆగడాల్ని నిలువరించుకోలేక ఆమె మొగుడు సుబ్బారాయుడుగారు పదేళ్ల కిందటే టపా కట్టీసేడు.

ప్రెసిడెంటుగారి పెళ్లాం సుశీల వంటింటి కుందేలు. మొగుడి మాట, అత్తగారి ఆన జవదాటదు. పేరుకు తగ్గట్టు సుశీలే!

తల్లి దగ్గిర పిల్లికూన, పెళ్లాం ముందు పెద్దపులి, ఊరందరికీ 'ఉగ్గర నరిసింగం' – నరిసింగం పంతులు చూడ్డానిక్కూడా నరసింహావతారమే! గిరజాల జుత్తు, బుగ్గల దాకా మెలితిరిగిన బొద్దు మీసాలూ, ఎప్పుడూ నిప్పులు కక్కే కళ్లూ, కండలు తిరిగిన శరీరం, నోరిప్పితే సింహగర్జన – పంతులు సార్థక నామధేయుడే!

ఎప్పుడూ పంచె కడతాడు. ఎప్పుడో తప్ప చొక్కా తొడుక్కోడు. భుజం మీద నలగని జరీ కండువా ఉంటుంది. కాలికి చెప్పులు, నోట్లో చుట్ట తప్పని సరి. గుట్టుగా 'తీర్థం' (మందు) కూడా పుచ్చుకుంటాడని కిట్టని వాళ్ళు అంటారు. 'మందు'ంటే 'ముంత' 'ముండ' జంటకదా! వేరే చెప్పాలా? పెసిడెంటన్నాక మగువ, మదిర పటా టోపం లేకపోతే పదవికే పరువునష్టం కదా?

ఇన్ని చెప్పి ఆయనగారి వయస్సు చెప్పలేదు కదూ? నిన్న కాక మొన్ననే ఆయనకు నాలుగు పదులు దాటి నాలుగు రోజులయింది. పెసిడెంట్‌గారి వయస్సు ఊసెందుకు వచ్చిందంటే ఆయనకు పెళ్లయి పదిహేనేళ్లయినా ఇంకా సంతానం కలగలేదు. అదే ఆ ఊరి జనాల ఆచ్చెర్రం. వాళ్ల ఆచ్చర్యానికి కారణం లేకపోలేదు. పెసిడెంటుగారి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## కొత్త సీరియల్ ప్రారంభం!



**గో**దావరి జీవనది. దాని ప్రవాహానికి అడ్డు, ఆపు, అలసట వుండవు. కాలంలా ప్రవాహం సాగిపోతుంది. ఆ ప్రవాహకాలం చరిత్రను సృష్టిస్తుంది, సాగిస్తుంది, మారుస్తుంది, మాపుతుంది, తిరిగి కల్పిస్తుంది. పుష్కరాలు గడిచిపోతాయి. జీవితాల్లో పుష్కరకాలం ఎన్నో మార్పులు తెస్తుంది. ఈ మార్పులు ప్రగతిని, అధోగతిని సృష్టిస్తాయి. వీటన్నిటికీ నిరంతరం పారే గోదావరే సాక్షి!

అవి పంథొమ్మిది వందల నలభైవ దశకం రోజులు. బ్రిటిష్ పాలనలో రెండవ ప్రపంచ యుద్ధం సాగుతున్న రోజులు. దేశంలో చెప్పుకోదగ్గ పురోగతి, అభివృద్ధి అసలు లేని రోజులు. మహనీయుడు కాటన్ దొర గోదావరికి ఆనకట్ట నిర్మించి పంటకాలవలు ప్రవహించేలా చేసిన మీదట సాగునీరు సహాయంతో పంటలు పండడం వలన తిండిగింజలకు లోటులేని ప్రాంతాల్లో వెలసిన సిరిపల్లె ఒక చిన్న గ్రామం.

సిరిపల్లెలో నలుగురైదుగురు భూస్వాములు మినహా మిగతా వారంతా చిన్నరైతులు, రైతుకూలీలు. పల్లెలో అంతాపోగేసి చిన్నాపెద్దా కలిసి ఐదు వందల గడపలు మించి వుండవు.

వూర్లోకల్లా చెప్పుకోదగ్గ భవంతి రాజశేఖరంగారిది. దివాణంలా వుండే ఆ లోగిలి చుట్టూ ప్రహరీ, ప్రహరీకొక పెద్ద గేటు. నడవకి ఇరుపక్కలా ఎత్తైన అరుగులు, అరుగులు మధ్య ఏనుగు దూరేటంత సింహద్వారము – లోపల పెద్ద మండువా, మండువా చుట్టూ గదులు, వెనక పెద్ద వసారా – దాని వెనుక విశాలమైన పెరడు.

రాజశేఖరంగారికి పిల్లలు లేరు. కామరాజు అనే పిల్లాణ్ణి దత్తత తీసుకున్నారు. రాజశేఖరం దంపతులు కాలం జేసే

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

బిరగో డియోప్ ఫ్రెంచిలో చెప్పిన

# ఆఫ్రికన్ కథలు

స్వేచ్ఛానుకరణ

కవన శర్మ

డియోప్ 1906లో సెనెగల్‌లోని డోహర్‌లో జన్మించాడు. అతను ఫ్రాంసులో పశువైద్యం అభ్యసించాడు. ఆ దినాల్లో ఫ్రెంచివారు, తమ పరిపాలనలో ఉన్న ఇతర దేశస్థులను, తమ సంస్కృతిలో సమైక్యం చేసుకోవాలని ప్రయత్నిస్తూ ఉండేవారు.

తమ ఉనికిని కోల్పోవటానికిష్టపడని 'నీగ్రో' మేధావులు దానిని సాహిత్యపరంగా ఎదుర్కొన్నారు. తమ సంస్కృతిని తమ కథల ద్వారా తెలియచెప్ప ప్రయత్నించారు. అటువంటి వారిలో డియోప్ ఒకరు. ఆ సందర్భంలో చిన్న పిల్లలకి కథలు చెప్పే ముసలాయన పాత్ర ద్వారా తన దేశపు కథలు ఫ్రెంచిలో చెప్పాడు డియోప్. ఆ పాత్ర పేరు 'అమ దౌ కవుంబా'.

ఇతని కథలో మనుష్యులు, జంతువులు పాత్రలు. ఇతని కథల్లో హాస్యం, పెద్దగా పాండిత్యం, జ్ఞానం లేకపోయినా ప్రజలకి మోక్ష మార్గం చూపే మత పెద్దల మీద కొన్ని విసుర్లు ఉంటాయి.

ఈ కథలని స్వేచ్ఛానుకరణతో, తెలుగు పాఠకులకి పరిచయం చేయాలనుకొంటున్నాను.

పాత్రల పేర్లు పాఠకుల సౌలభ్యం కోసం మార్చాను.

– కవన శర్మ

## 1. తీర్పు

ఆ ఊళ్లో కోతులకి ఏ మాత్రం మనుష్య బుద్ధి లేదు. అవి పుచ్చకాయలతోట మీద దాడి చేయటం అంత పెద్ద తప్పు కాదు. కాని పుచ్చకాయలను దొంగలించటంలో తోటంతా తొక్కి నాశనం చేయటం తప్పు కాదూ? అది పెద్ద తప్పు. కోతుల రాజు 'వాలా' తన వాళ్లకి క్రమశిక్షణ నేర్పలేదు. చక్కగా ఒక లైనులో నిలబడి ఒకరి నుంచి మరొకరు పుచ్చకాయలు అందించుకొంటూ తోట బయటకు చేరవేయటం వాటికి 'వాలా' నేర్పలేదు. వాళ్లు ఆ విధంగా చేసి ఉంటే డుంబన్నకి పెద్దగా కోపం వచ్చేది కాదేమో! దానిని తన పెళ్లాం మీద చూపించేవాడు కాదేమో!

కాని కోపం వచ్చింది అతనికి. అతని చేతికి 'వాలా'గాని, అతని అనుచరులుకాని దొరకలేదు. దొరికితే అతని తాత,

## ఆకాశవాణిలో నా అనుభవాలు

**గత రెండేళ్లకి పైగా పాఠకులు ఆస్వాదించి, ఆదరించిన డి. వెంకట్రామయ్యగారి**
**'ఆకాశవాణిలో నా అనుభవాలు'**
**త్వరలో పుస్తక రూపంలో వెలువడుతుంది.**
**పూర్తి వివరాలు జూన్, 2014 సంచికలో.....**

వాలా తాతకి ఏం శాస్తి చేసాడో అటువంటి శాస్తే చేసేవాడు. డంబు తాత వాలా తాతకి ముడ్డి మీద వాత పెట్టాడు. ఎప్పుడు? ఇటువంటి తప్పుడు పనే ఆ తాత చేసినప్పుడే తాత వాత పెట్టాడు. అప్పటి నుంచే కదా సెనెగల్ కోతుల పిర్రలు ఎర్రగా ఉండటం మొదలైంది! కాని డుంబన్నకి ఆ వాలాగాడు కాని, అతని కొడుకులుగాని దొరకలేదు. అతనికి వచ్చిన కోపం, ఇంటికి వెళ్లేసరికి ఏమాత్రం తగ్గలేదు.

అతని భార్య కవుంబాలకి ఈ విషయాలు ఏమీ తెలియవు. ఇంటికి వచ్చిన భర్త కాళ్ల మీద మోకరిల్లి, బాల కాళ్లు కడుక్కోవటానికి నీళ్లు అందించింది. ఆ నీళ్లు కాళ్ల మీద పోసుకొని గట్టిగా అరిచాడు – "చంపేశావ్... బుద్ధి లేనిదానా! శ్రద్ధలేనిదానా! నీళ్లంత వేడిగా ఉంటే కాళ్లు బొబ్బలెక్కిపోవా!" అంటూ.

బాల నోరెత్తలేదు. మొగుడు అరుపులకి ఎప్పటిలాగా మౌనం వహించింది.

తినడానికి 'కసావు' ముద్ద పెట్టింది.

"నీళ్లు వేడిగా ఉన్నాయి. ముద్ద చల్లగా ఉంది. నీ బుర్రకేమైంది!" అని తిట్టాడు – "మనసెక్కడుందేం? ఉప్పు వెయ్యనే లేదు. మాంసం ఉడికించడం మర్చిపోయావా? మెత్తగా లేదు. మొగుడు మొత్తేవాడు కాడని నీకు అలుసు" అన్నాడు.

తిట్టదలుచుకొన్నాక అతనికి వంకలే దొరకవా! తిట్టి తిట్టి నోరు నొప్పి పెట్టి ఊరుకొన్నాడు కాని ఆమె జవాబు చెప్పలేదు. ఆ రోజు అతని కోపం కట్టలు తెంచుకొంది. చేతులకి పని చెప్పాడు. ఆమె ఏడవలేదు. అతనికి ఉడుకుమోత్తనం వచ్చింది. ఊళ్లో కోతులకీ తనంటే భయం లేదు. ఇంట్లో నాతికి భయం లేదు. సరిగ్గా అప్పుడే అతనిలో వివేకం నశించింది.

"ఫో! మీ పుట్టింటికి ఫో! నిన్ను నేను వదిలేస్తున్నాను" అంటూ కోపంలో లెక్కపెట్టుకోకుండ మూడుసార్లు అనేసాడు.

ఆమె మౌనంగా పెట్టే బేడా సర్దుకొంది. నగా నట్రా పెట్టుకొంది. అతనే పొమ్మన్నాడు కనక కన్యాశుల్కం, పెట్టిన నగలు, కొన్ని బట్టలు వెనక్కి ఇవ్వక్కర్లేదు. అదీ మేలే! తను యవ్వనంలో ఉంది. మరో మొగుడు దొరకకపోడు. ఆమె పుట్టింటికి కదిలింది.

ఆమె పరికిణీలో పిరుదులు గుండ్రంగా ఎత్తుగా ఉండి లయబద్ధంగా అడుగులు పడ్తున్నాయి. చోళీ వెనక నుంచి స్తనాలు ముందుకు పొడుచుకొని వస్తూ కవ్విస్తు న్నాయి. పూసలదండల వడ్డాణాలు గలగలమంటున్నాయి. ఆమె వంటి సువాసనలు డుంబన్న ముక్కుకి గిలిగింతలు పెడ్తున్నాయి.

తను తప్పు చేస్తున్నాడా? ఆమె వెంటపడి జబ్బ పుచ్చుకొని వెళ్లవద్దని బతిమాలి వెనక్కి తెచ్చుకోవాలా? అని కాస్సేపు సందిగ్ధంలో పడ్డాడు. కోతుల వంశానికి బుద్ధి చెప్పిన వంశం తనది. 'రెండు రోజులు బింకంగా ఉంటే ఆమె మొగుడు కోసం పరిగెత్తుకు వస్తుంది. లేకపోతే పుట్టింటివారు వచ్చి వారే ఆమెను దిగబెడ్తారు' అని నచ్చ చెప్పుకొన్నాడు.

రెండు రోజులైంది. మూడు రోజులు గడిచాయి. ఎవరూ రాలేదు. కూర్చోవలసి వస్తేగాని ఎవరికి పిర్రలు గుర్తురావు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020